


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 17 జూన్ 2025 | పేజీలు 8


## ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతును రాజు చేయడమే..



# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- వనపర్తి జిల్లాలో రైతు భరోసా ద్వారా 1.34 .539 రైతుల ఖాతాల్లో 95. 53 కోట్ల నిధుల జమ
- రైతులు పంట మార్పిడితో ఆధునిక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి
- పామ్ ఆయిల్. కూరగాయల సాగుపై దృష్టి సారించాలి
- రైతు నేస్తంలో ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించి ఆధునిక వ్యవసాయంతో లాభసాటిగా ఉండాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సహచర మంత్రి వర్గంతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల రైతులతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించేందుకు స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వ్యవసాయ అధికారులు, రైతులు కలిసి నాగవరం రైతు వేదికలో హాజరయ్యారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు వ్యవసాయ రంగం పైదిశా నిర్దేశం చేయడమే కాకుండా ఖరీఫ్ పంటకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇచ్చారు. కంప్యూటర్ మీట నొక్కి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులను రాజును చేయడమే కాకుండా వ్యవసాయం పండగల జరగాలి అనే ఉద్దేశ్యంతో రైతులకు అన్ని విషయాల్లో అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ రోజు నుంచి కేవలం తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు ఖాతాల్లో రైతు భరోసా జమ చేయడం జరుగుతోందన్నారు. రైతులు సాంకేతిక ఆధునిక వ్యవసాయం చేయాలని అప్పుడే రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయి దేశంలో మొదటి స్థానంలో నిలుస్తుందని వెల్లడించారు. అదేవిధంగా రైతులు సోలార్ ద్వారా పంపు సెట్లు నడిచే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అందుకు ప్రభుత్వం తరపున సహాయ సహ కారాలు అందిస్తామని తెలియ జేశారు. రైతులు పంట మార్పిడి పై దృష్టి సారించాలని సూచించారు.



2లో

# వైద్య కళాశాలలో సంస్కృతీ సంబరాలు

- వైద్య విద్యార్థులతో కలెక్టర్ నృత్యం
- ట్రెడిషనల్‌డేలో కలెక్టర్‌తో విద్యార్థుల ఆనందోత్సవం





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన (ట్రెడిషనల్ డే) సాంప్రదాయ దినోత్సవ వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైద్య విద్యార్థినిలు నిర్వహించిన నృత్యాలలో కలెక్టర్ బాదావత్ సంతోష్ నృత్యాలు చేస్తూ విద్యార్థినీ విద్యార్థులను ఉత్తేజపరిచారు. వైద్య కళాశాల వైద్య విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా దుస్తులను ధరించి, వివిధ రకాలసంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. పాటలు, నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు బాగా చదివి రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందని వాటిని అన్నిటిని సద్వినియోగం చేసుకొని, ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి వైద్య విద్యార్థిపై ఉంటుందని సూచించారు. పట్టణాలు, నగరాల్లో వైద్య సేవలు సులువుగా అందుబాటులో ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. ఈ అసమానతలను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు సేవలందించడం ప్రతి ఒక్కరికి బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వైద్య వృత్తి అనేది కేవలం డబ్బు సంపాదనకు సంబంధించినది కాదు,

మిగతా 2లో

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మెజర్ న్యూ స్ :** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ నారాయ ణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశం గది ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కార్యాలయపు గదులను, పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సమావేశపు గది నిర్వహణ చాలా చక్కగా చేశారని జిల్లా డీఎంహెచ్వో ని ప్రశంసించారు. అలాగే ఈ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ చాలా కీలకమైనదని అన్ని కార్యక్రమాలలో లక్ష్యాల పరంగా పురోగతి సాధించాలని అన్నారు. కొత్తగా వచ్చిన ప్రోగ్రామ్ అధికారులు, సిబ్బం ది అందరూ కలిసికట్టుగా పనిచేసి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .జయచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ సమావే శపు గది నిర్వహణకు ప్రేరణ కలెక్టర్ ని వారు అడిగిన వెంటనే స్పందించి జిల్లా పురోగతికి, వైద్యశాఖ అభివృద్ధికి, సమావేశపు గది నిర్వహణకు పాటుపడడం చాలా గర్వించదగ్గ విషయ మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ మేడం , డిపిఓ బిక్షపతి ,సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమా ర్ ,ఆరోగ్య విస్తరణ అధికారు లు విజయ్ కుమార్ , గోవిందరాజు , ఫార్మసిస్ట్ సూర్య కాంత్ రెడ్డి , డి డి ఎం రాఘవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోండి

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** రైతులు భూమికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి రైతులకు సూచించారు. సోమవారం ఆమె జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూముల విషయంలో నిత్యం రెవెన్యూ కార్యాలయాలకు తిరుగుతున్నారని అన్నారు. ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకు రావడంతో పాటు అందులో గతంలో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించేందుకు మార్పులు తీసుకొచ్చిందన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారాని ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకేసారి సమస్యలు పరిష్క రించేందుకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలేపల్లి గ్రామంలో దాదాపు 75 మంది రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్నట్లు తహసిల్దార్ నర్సింగ్ రావు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## “రైతు నేస్తం” కార్యక్రమం వీక్షించిన కలెక్టర్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల మండలం కొండపల్లి గ్రామ రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటు పడుతుందని,ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను

మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మెఘా రైతులతో మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఒకే రకమైన వ్యవసాయం కాకుండా పంటల మార్పిడి పై దృష్టి సారించాలని, సూచించారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే కూరగాయల సాగు పప్పు ధాన్యాల సాగు పామాయిల్ సాగు వంటి పంటలపై దృష్టి సారించాలని తద్వారా రైతులు లాభసాటి వ్యవసాయాన్ని చేయవచ్చునారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల చేసి మీట నొక్కడం ద్వారా వనపర్తి జిల్లాలోని రెండు ఎకరాల లోపు భూమి ఉన్న134537 మంది రైతులకు రూ. 95.53కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులకు రోజుకు కొంత మంది చొప్పున 9 రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. రైతులు ప్రతి మంగళవారం రైతు వేదికలకు హాజరై ఆధునిక వ్యవసాయం పై శాస్త్రవేత్తల ద్వారా మెళుకువలు నేర్చుకోవడమే కాకుండా తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## వైద్య కళాశాలలో సంస్కృతీ సంబరాలు

(మొదటిపేజీ తరువాయి)

అది ఒక సేవా వృత్తి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పవిత్రమైన బాధ్యత వైద్యులపై ఉంటుంది, బాధ్యతను గుర్తించి, అవసరమైన వారికి సేవ చేయాలని అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య విద్యార్థులు తమ చదువులో రాణించడానికి, మంచి వైద్యులుగా మారడానికి అవసరమైన లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. తాను కళాశాలలో విద్యార్థిగా చదువుకుంటున్న సమయంలో కళాశాలలో ఇలాంటి వేడుకలో పాల్గొని ఘనంగా జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. భారతీయ కలలు సంప్రదాయ నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కళాశాలల్లో సాంస్కృతిక దినోత్సవం, విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి మరియు వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక అవకాశం లభిస్తుందని, తద్వారా వారికి చదువుపట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వైద్య విద్య చాలా ఒత్తిడితో కూడిన విద్యా అని అలాంటి వైద్య విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరపడతాయని ఆయన తెలిపారు. ఈ వేడుక ద్వారా, విద్యార్థులు తమ సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకోవడానికి, దానిని గౌరవించడానికి మరియు దానిని భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రేరణ పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, నాగర్ కర్నూల్ డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "రైతు నేస్తం" కార్యక్రమం వీక్షించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి పంటలు పండించాలని, కొత్త సాంకేతికతలను ఉపయోగించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని, భూమిని సంరక్షించుకుంటూ, పర్యావరణానికి హాని కలగకుండా వ్యవసాయం చేయడం ప్రస్తుత కాలంలో చాలా ముఖ్యమని కలెక్టర్ రైతులకు సూచించారు. వరి,పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా కూరగాయలు, పండ్ల తోటలు, వాణిజ్య పంటల సాగు, అలాగే ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు సూచనలను స్వీకరించి ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని కోరారు. ప్రతి మంగళవారం రైతు వేదికలలో ఉదయం 10 గంటల నుండి 11గంటల వరకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో రైతులు పాల్గొని నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.

## ఉచిత కోచింగ్ కు దరఖాస్తుల అహ్వానం

### - బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సివిల్ సర్వీసెస్-2026 కు గద్వాల జిల్లాలోని ఆసక్తిగల అభ్యర్థుల నుండి ఉచిత కోచింగ్ కు దరఖాస్తులు కోరుతున్నట్లు బి.సి.స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు వెబ్సైట్ www.tgbcstudycircle.chg.gov.in నందు ఈ నెల 16 నుండి జూలై 8వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 25-07- 2025 నుండి 30-04- 2026 వరకు (9 నెలలు) ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. బీసీ,ఎస్సి,ఎస్టి, ఈబిసి అభ్యర్థులు అర్హులని రిజర్వేషన్ ప్రకారం వారిని ఎంపిక చేయబడునని అన్నారు. ఎంపికైన 100 మంది అభ్యర్థులకు భోజనం, అకామిడేషన్ మరియు ట్రాన్స్ పోర్ట్ ఖర్చులకు నెలకు 5వేల రూపాయలు స్టైఫండ్ తో పాటు వీరికి లైబ్రరీ వసతి సౌకర్యం ఉందని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష జూలై 12వ తేదీన నిర్వహించబడునని, ఇతర వివరములకు 08546- 293022, 9985434941 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## చిన్న పిల్లల్లో నీళ్ల విరేచనాలను జాగ్రత్తలు తీసుకోవాలి : డా.స్వరూపారాణి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర సోమవారం స్టాప్ డయోరియా కార్యక్రమం పై అవగాహన సదస్సును డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలలో వచ్చే నీళ్ల విరోచనాలు వ్యాధిని అంతముందించడానికి అందరు కృషి చేయాలని చెప్పారు. 0-5 సంవత్సరాల్లోపు చిన్నపిల్లల్లో ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి విరోచనాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్సలు చేయాలని, తీవ్రత ఉన్న వారిని ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. ఈ వ్యాధిని అరికట్టడానికి పరిశుభ్రమైన మంచినీరు, ఆహారం తీసుకోవాలని, శిశువులకు తల్లిపా లు అందించాలని, బయట దుకాణాల్లో దొరికే ఆహారం తినకూడదని ఆమె చెప్పారు. ఇంటింటి సర్వేలో ఎవరికైనా నీళ్ల విరోచనాలు ఉన్నట్లయితే రిజిస్టర్ చేసుకొని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు 14 రోజులు వాడాలన్నారు. జూన్ 16 నుండి జూలై 31 వరకు కొనసాగుతుంది. ప్రతి పి.హెచ్.సి సబ్ సెంటర్ల యందు ఓఆర్ఎస్, జింక్ కార్నర్ ను నేల కొల్పవలెను. మండలంలోని ప్రతి పాఠశాల, అంగన్వాడి సెంటర్ల లో ఓఆర్ఎస్ ప్యాకెట్ల ఉంచవలెను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏకరూప దుస్తుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి

### - విద్యాశాఖ అధికారుల సమావేశంలో కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాలనలో పాఠశాలల్లో విద్యార్థులకు వెంటనే పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. ఈ రోజు వరకు ఎంతమంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు, ఎంతమంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు అనే వివరాల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అన్ని తరగతులకు కలిపి 1,25,983 పాఠ్య పుస్తకాలు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 48,011 మంది విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏక రూప దుస్తులు పి.డి డి ఆర్ డి ఓ, మెప్మా నుండి 34,665 వచ్చాయని, అందులో మొదటి విడతగా ఒక జత దుస్తులు 12,737 మంది విద్యార్థులకు దుస్తులు అందించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి వివరించారు విద్యార్థులు పాఠశాలకు హాజరు కాగానే పుస్తకాలు, దుస్తులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్పందించిన కలెక్టర్ పాఠశాల వారిగా నిర్ణిత ప్రొఫార్మలో పూర్తి నివేదికను ఇవ్వాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. పదవ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులకు మ్యాథమాటిక్ సబ్జెక్టులో విద్యా సామర్థ్య పరీక్ష నిర్వహించేందుకు ప్రణాళికలు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం తెలుసుకునేందుకు మ్యాథమాటిక్ సబ్జెక్టు ఫోరమ్ అధ్యాపకుల ద్వారా ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్న పత్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నాలుగు సెట్ల ప్రశ్న పత్రం తయారు చేయాలని, ఈ వారంలో పరీక్షల నిర్వహణ మార్కులు ప్రకటించడం పూర్తి చేసి పరీక్షలో కనీస మార్కులు సంపాందించని విద్యార్థులకు నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష చాలా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా నుండి ఏ ఒక్క విద్యార్థి మేథమాటిక్ సబ్జెక్ట్‌లో ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ గణేష్, పిడిఆర్‌డిఓ ఉమాదేవి, సి.యం.ఓ యుగంధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### - కలెక్టరేట్ ప్రజావాణిలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కి వచ్చి తమ సమస్యలను విన్నవించుకునే ప్రజల వినతులను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే తూడిమేగారెడ్డి అధికారులను కోరారు.సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారు ప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలాచర్యలుతీసుకోవాలని సూచించారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** ఈరోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో ఉదయం 10 14 నిమిషాలకు పశు సంవర్ధక మత్స్యకార పాడి పారిశ్రామిక క్రీడా మరియు యువజన శాఖ మంత్రివర్యులు అధికారంగా పదవి బాధ్యతలు మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేపట్టిన సందర్భంగా ప్రత్యేక 27 వ ఛాంబర్ కేటాయించడం జరిగింది. చాంబర్లో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మొదటి సంతకం చేసిన తర్వాత నారాయణపేట జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## పారిశుద్ధ్య లోపం-వ్యాధులకు నిలయం



**నవాబుపేట మేజర్‌న్యూస్:** నవాబుపేట మండల కేంద్రంలోని తాళ్లవాగు, పశువైద్యశాల,బస్టాండ్ పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ, వర్షాకాలం వ్యాధులకు నిలయంగా మారుతుంది, ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ వివరణ కోరగా,త్వరలోనే పారిశుద్ధ్య సిబ్బందితో ఆ ప్రాంతాలను వ్యర్థాలను తొలగించి శుభ్రపరుస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

### - అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత

**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వెంటనే ఉపాధ్యాయుల కొరత తీర్చాలని అఖిలపక్షం, బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. దేశంలోనే విద్యాపరంగా వెనుకబడిన జిల్లాగా గద్వాల ప్రాంతం ఉండడం దుర దృష్టకరమని కే.టి.దొడ్డి, గట్టు మండలాలలో విద్యా శాతం అక్షరాస్యత తక్కువగా ఉందని,బాలల హక్కుల పరిరక్షణ వేదిక, అఖిలపక్ష కమిటీ విచారణలో కేటి దొడ్డి మండలంలో నూరు మంది ఉపాధ్యాయులు, గట్టు మండలంలో 80 మంది ఇతర మండలాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని తెలిపారు. ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలను పంపని పరిస్థితిలో ఉందని,ప్రైవేట్ పాఠశాలలో పర్యవేక్షణ,ఫీజుల నియంత్రణలో విద్యాహక్కు చట్టం అమలుచేయడం లేదన్నారు. ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలు మరియు మౌలిక వసతులు లేవని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేయకపోతే గతం మాదిరిగానే విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరారు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలేని పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, చాకలి ఆంజనేయులు, ఆటో మక్బూల్, మాచర్ల ప్రకాష్, సిపిఎం వెంకటస్వామి, అతికూర్ రహిమాన్ మోహన్ రావు శంకర్ ప్రభాకర్, దండోరా ఆంజనేయులు, ఎస్పీ, హనుమంతు, నందిన్నె వీరన్న, అనిమిరెడ్డి, చిన్నపాడు ఆంజనేయులు ఎల్కూరు భాస్కర్, సాయికుమార్, జయన్న, విద్యార్థి నాయకులు యూనస్, తీర్మల్, చాంద్ పాషా, సవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న పీయూలో ఇంటర్నేషనల్ వెబినార్



మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ మరియు బియాండ్ యువర్ మైండ్ సంయుక్తంగా కాన్షియస్ లివింగ్ అనే అంశంపై ఇంటర్నేషనల్ వెబినార్ కార్యక్రమం నిర్వహిస్తామని పియు వీసీ శ్రీనివాస్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ,అకాడమీ ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్ర కిరణ్ ,కోఆర్డినేటర్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ కె ప్రవీణ లు బియాండ్ యువర్ మైండ్ మెంబర్ గుప్తా కలిసి బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ,ఈనెల 20 న జరిగే ఈ వెబినార్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, కీనోట్ స్పీకర్ గా ప్రొఫెసర్ సరోజ గుల్లపల్లి మెల్బోర్న్, ఆస్ట్రేలియా వారు హాజరవుతారని అన్నారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కో– కన్వీనర్స్ డాక్టర్ ఎన్ రవికుమార్ డాక్టర్ అర్జున్ కుమార్ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ డాక్టర్ గాలన్న,డాక్టర్ జ్ఞానేశ్వర్ .డాక్టర్ ఈశ్వర్ కుమార్ ,డాక్టర్ చిన్న దేవి ,డాక్టర్ వెంకట రాఘవేందర్ ,డాక్టర్ శివకుమార్ సింగ్ పాల్గొన్నారు.

## కొన్నూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన శివసాగర్




మదనాపురం మేజర్‌న్యూస్: మదనాపురం మండలం కొన్నూరు గ్రామానికి చెందిన శివ సాగర్ కొన్నూరు ప్రాథమిక పాఠశాలలోని పేద విద్యార్థుల లకు రూపాయలు 200000సొంత ఖర్చులతో స్కూల్ బ్యాగులుఅందజేశారు. ఈ సందర్భంగా శివసాగర్ మాట్లాడుతూ నేను కూడా ఇదే స్కూల్ లో చదువుకున్నాను కాబట్టి నేను చదువుకున్న రోజుల్లో మాకు కనీస సౌకర్యాలు లేవు కాని ఇప్పుడు అన్ని విధాలుగా విద్యార్థులకు అన్ని ఉన్నాయి కనుక విద్యార్థులు మంచిగా స్కూల్ కి వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నేర్చుకొని మంచి మార్గం లో నడవాలని,ఉన్నత స్థాయికి వెళ్లాలని,అన్ని దానాల్లో కన్నా విద్యా దానం గొప్పదని,మంచిగా చదువుకొని మనల్ని కన్న తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు తీసుకొని రావలని,నేటి బాలలే రేపటి పౌరులని అది నిజం చేయాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయిని రాములు, మహేష్, పుట్ట మోగిలిన్న, రతన లాల్, వెంకటేష్, శేఖర్, శివ,మహేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## బ్లాక్ గ్రానైట్ అనుమతులను నిలిపి వేయాలి



చారకొండ: మేజర్‌న్యూస్: మండలంలోని సిరసనగండ్ల సమీపంలోని సర్వే నంబర్ 182లో బ్లాక్ గ్రానైట్ అనుమతులను నిలిపి వేయాలని సిరసనగండ్ల గ్రామానికి చెందిన పలువురు రైతులు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఏలాంటి సమాచారం, అభిప్రాయం తీసుకోకుండా ఎం.డి ఖయ్యూం అనే వ్యక్తికి బ్లాక్ గ్రానైట్ అన మతులు లభించాయని దాంతో సమీపంలోని వ్యవసాయ పొలాల్లోని పంటలు, మూగజీవాలు, చిన్న చిన్న పరిశ్రమలు, ఇతరాత్ర అన్నింటికి భారి నష్టం కలుగుతుందని అన్నారు. గ్రానైట్ తవ్వకాల వల్ల తీవ్రమైన పర్యావరణ, కాలుష్యం ఏర్పడి చుట్టు పక్కల రైతులు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. బ్లాక్ గ్రానైట్ అనుమతులు వెంటనే రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ అద్దంకి సునితకు రైతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పసుల శ్రీను, విజయ్, చంద్రయ్య, కొండల్, పెద్దయ్య, పాపయ్య, సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశం చారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించా లని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి సి. ఈ. ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి. ఓ నర్సింహులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జూన్ 16 నుండి జులై 31 వరకు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం అతిసార వ్యాధి,నివారణ చికిత్స కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్ జూన్ 16 నుండి జులై 31 వరకు 45 రోజుల పాటు అతిసార వ్యాధి నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లల లో అతిసార వ్యాధి ప్రబలకుండా నివారణలో భాగంగా పి.హెచ్.సి.లు,సబ్ సెంటర్ల ద్వారా ప్రతి ఇంటికి ఓ.ఆర్.ఎస్.పాకెట్లు, జింక్‌టాబ్లెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య డాక్టర్ కె.కృష్ణ మాట్లాడుతూ అతిసార వ్యాధి కారణంగా దేశంలో 4.8 శాతం పిల్లలు చనిపోతు న్నారని తెలిపారు. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితిలో చిన్న పిల్లలలో డయేరియా సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి కనుక ఐదు సంవత్సరాలలోపు పిల్లలున్న ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్ మరియు జింక్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తారీకు నుంచి జులై 31వ తారీకు వరకు ఇంటింటికీ పంపిణీ, వీటిని వినియోగించడం గురించి ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. జిల్లా అంతట ఈ కార్యక్రమం జరుగుతుం దని వైద్యాధికారులు సిబ్బంది ఈ విషయంలో సరియైన సూచనలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఓఆర్ఎస్ వాడకం గురించి తెలిపారు. ఒక ప్యాకెట్ను లీటర్ మంచి నీటిలో కలుపుకొని నీళ్ల విరేచనాలు ఉన్న పిల్లలకి త్రాపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డా.భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ, జిల్లా మాస్ మీడియా అధికారి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ

**- నిబద్ధత ఉన్న ప్రభుత్వం బిజెపి మోడీ ప్రభుత్వమే**

**- బలిగెర శివారెడ్డి**





గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: పట్టణంలోని 36 వార్డులో బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభ్యర్థి బలిగెర శివారెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వస్తున్న రేషన్ బియ్యం గురించి, హెల్త్ కార్డుల గురించి వివరించారు. పేదల సంక్షేమానికి నరేంద్ర మోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం విపత్తల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధానిమంత్రి నరేంద్ర మోడి దూర దృష్టితో పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు. స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల పైగా మరుగు దొడ్డు నిర్మాణం చేయించడం జరిగిందని దేశంలో మారుమూల ప్రదేశానికి వెళ్లిన సబ్సిడీతో కూడిన ఎరువులు విరివిగా దొరుకుతున్నాయని అన్నారు. సైన్యానికి సంబంధించిన సదుపాయాలు సమకూర్చడంలో నాలుగు చాలా ఇబ్బందికర పరిస్తితుల నుంచి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ రంగానికి అత్యధిక నిధులను కేటాయించి దేశ భద్రత పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధిని తెలియజేసారు. అనంతరం వార్డులో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,జిల్లా ఓబీసీ మోర్చా. అధ్యక్షుడు దేవదాస్, బిజెపి సీనియర్ నాయకులు డబ్బులేటి నరసింహ, ఢిల్లీవాల కృష్ణ , మోహన్ రెడ్డి ,నరసింహ శెట్టి వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# బీసిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా పెలివిల్ల తిరుపతయ్య యాదవ్ ఎన్నిక

**- బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు**

**- నాగనమోని చెన్న రాములు నియామక పత్రం అందజేత**



మదనాపురం మేజర్ న్యూస్ : వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నాగనమోనీ చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీసీఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పెల్లి విల్లా తిరుపతయ్య యాదవ్ (ఎల్ఐసి అడ్వైజర్) ను ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గుంటి కురుమూర్తిని ప్రమోట్ చేస్తూ వెనుకబడిన కులాల సమాఖ్య బిసిఎఫ్ అనుబంధ సంస్థ అయినా బీసీ విద్యార్థి ఫెడరేషన్ ( బీసీఎస్ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. బీసీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన కురుమూర్తికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్రంలో బీసీవిద్యార్థి ఫెడరేషన్ బలోపేతం చేయాలని అన్ని విద్యాసంస్థల్లో బీసీ ఎస్ఎఫ్ కమిటీలను వేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన పెలివిల్ల తిరుపతయ్య యాదవ్ ను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ వనపర్తి జిల్లాలో బీసీఎఫ్ ను మరింత బలోపేతం చేస్తూ బీసీ ఉద్యమాన్ని ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తూ బీసీల సమస్యలపై కృషి చేస్తూ బీసీల డిమాండ్లను సాధించేందుకు కోసం 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు నిరంతరం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . బి సి ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి నన్ను వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా నియమించి నాపైన మరింత బాధ్యతను పెంచినందుకు చిన్న రాములు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను వనపర్తి జిల్లాలో బీసీలను ప్రతి గ్రామాల తిరిగి చైతన్యం చేస్తానని రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీసీ కాండేట్లను గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీటీసీ రామన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భగవంతు గౌడ్, రాష్ట్ర స్టూడెంట్స్ వింగ్ (బీసీఎస్ఎఫ్) అధ్యక్షులు కురుమూర్తి రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బహుజన రమేష్, బీసీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బి సి ఎఫ్ అనుబంధ మహిళా సంఘం మహజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జానంపేట లీలావతి పాల్గొన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య గౌడ్



మక్తల్ మేజర్ న్యూస్ : ఇటీవల క్యాబినెట్‌లో మంత్రి పదవి దక్కిన వాకిటి శ్రీహరికి సోమవారం సచివాలయంలో 27వ నంబర్ ఛాంబర్‌లో మంత్రి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరికి మండల పరిధిలోని భూత్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య గౌడ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫెయిల్ అయిన విత్తనపత్తి రైతుల జాబితాను కలెక్టర్‌కు నివేదిస్తాం

- ఫెయిల్ అయిన విత్తనపత్తి రైతులు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మీ పేర్లు నమోదు చేసుకోండి
- విత్తనపత్తి రైతు సమస్యలను పరిష్కరిస్తామన్న రాష్ట్ర వ్యవసాయ రైతు కమీషన్
- విలేఖర్ల సమావేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఫెయిల్ అయిన విత్తన పత్తి రైతుల జాబితాను త్వరలోనే జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందజేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో విత్తన పత్తిని సాగు చేస్తున్న రైతులు వారి సమస్యలను పరిష్కరిస్తామని గత కొద్ది రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కంపెనీ మరియు సీడ్ ఆర్గనైజర్ల చేతిలో రైతులు అనేక రకాలుగా మోసపోతూ నష్టాల బారిన పడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డికి అట్టి సమస్యలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వివరించి, వినతి పత్రాన్ని అందజేశామని, దీనికి వారు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పాస్ ఫెయిల్‌తో సంబంధం లేకుండా రైతులకు డబ్బులు ఇవ్వాల్సిందేనని, యజమాన్య హక్కులను రైతులు కోల్పోవాల్సిన అవసరం లేదని, జిఓటి అనేది కంపెనీలు తమకు తాము వెసులుబాటు కల్పించినదే కానీ, పాస్ మరియు ఫెయిల్ పూర్తి బాధ్యత కంపెనీలే భరించి, రైతులకు డబ్బులు చెల్లించాలని తెలిపారు. ఒప్పంద వ్యవసాయం చేయాలనుకునేవారు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రైతుకు సరైన దిగుబడి రానట్లయితే వారు ఇచ్చిన హామీ మేరకు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని రాష్ట్ర వ్యవసాయ రైతు కమీషన్ చెప్పిందని అన్నారు. ఫెయిల్ అయిన విత్తనపత్తి రైతులు రైతు పేరు లాట్ నంబర్ గ్రామం ఆర్గనైజర్ పేరు పూర్తి వివరాలను నేరుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో అందజేస్తే అన్ని వివరాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాస్ అయిన ఫెయిల్ అయిన ఏ పంట అయినా సరే కంపెనీలు మాత్రం రైతుకు ధర చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే భూమిని కోల్పోయిన రైతులు కూడా రైతు యొక్క పూర్తి వివరాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయం కు అందజేస్తే వాటి వివరాలను కమీషన్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యపై పోరాడడానికి కృషిచేసి రైతుకు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు,జిల్లా కార్యదర్శి లవన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, చిన్న రాముడు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో రైతు నేస్తం



అడ్డాకుల, మేజర్‌న్యూస్: అడ్డాకుల మండలంలోని రైతు వేదికలలో సోమవారం రైతు నేస్తం కార్యక్రమాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు, అధికారులు సీఎంతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు, మండల నాయకులు వీక్షించారు.

## బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్నారని, పెంచిన చార్జీలతో చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు, పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు, కల్వకుర్తి నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ చిరంజీవి, ఏఐవైఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ ప్రసాద్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## త్రాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని త్రాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు, ఒకటో వార్డులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ఏఈ షబ్బీర్ అహ్మద్ తో కలిసి వాటర్ ట్యాంకులను పరిశీలించారు, ట్యాంకుల వద్ద క్లోరినేషన్ టెస్టింగ్ చేయడం జరిగింది, వర్షాకాలంలో ట్యాంకులలో పురుగులు పడకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు, ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు, ఆయన వెంట మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి, పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**చారకొండ: మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయంలో సోమవారం బ్యాండు మేళాల నడుమ వేద పండితులచే వేద మంత్రాలు, మామిడి తోరణాల నడుమ ఉదయం 11 గంటలకు శ్రీలక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామికల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణానికి విద్య కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ రాష్ట్ర పొల్యూషన్ సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్, పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులార తిలకించారు. ఉదయం ధ్వజారోహణము, అర్చనలు, భగవద్గీత పారాయణము, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమలు నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన చిలుకాని జైపాల్ రెడ్డి, సరిత దంపతులు స్వామి వారి కల్యాణోత్సవాన్ని జరిపించారు మండల కేంద్రానికి చెందిన కుకుడాల కృష్ణయ్య, లక్ష్మమ్మ దంపతులు భక్తులకు అన్నధానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణశర్మ, ఆనిల్ శర్మ, వేణుశర్మ ప్రశాంత్ శర్మ, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదు - విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ



**లింగాల, మేజర్ న్యూస్:** చదువుకోవాలనే కోరిక బలంగా ఉన్నప్పుడు ఎంతటి ఉన్నతమైన లక్ష్యనైనా సులభంగా సాధించవచ్చునని చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ అన్నారు. సోమవారం లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. బడుగు బలహీన వర్గాలలో అక్షరాస్యత శాతం పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. సర్కార్ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజన పథకం, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కాలర్ షిప్పులు, డిజిటల్ విద్య వంటి అనేక అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం కొండయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్లు, అధికారులు

- ఉత్తమ పాలనకు ఏడాది మైలురాయి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తన ఏడాది పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు సమిష్టిగా కలిసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాను అభివృద్ధి పథంలోకి వేగంగా తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పథకాలు ఎన్నో ఉన్నప్పటికీ, కొన్నిసార్లు అవి అర్హులకు చేరడంలో జాప్యం లేదా అవకతవకలు జరుగుతుంటాయి, ఈ సమస్యలను అధిగమించి, పథకాల లబ్ధి నిజమైన అర్హులను గుర్తించి అర్హులకే చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని నెరవేర్చడానికి అత్యంత కీలకంగా జిల్లాస్థాయి అధికారులు వ్యవహరించాలన్నారు, పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, అధికారులు తమ విధులకు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని, కేవలం కార్యాలయాల్లో కూర్చుని కాకుండా, క్షేత్ర స్థాయిలో పర్యటించి పథకాల అమలును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని కలెక్టర్ అన్నారు. కేవలం సంక్షేమ పథకాల అమలుతో ఆగకుండా, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ శాఖల పరిధిలో సమన్వయంతో పనిచేయడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపినారు. కేవలం ఉద్యోగం అనే కాకుండా, ప్రజలకు సేవ చేసే అవకాశం అనే దృక్పథంతో పనిచేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ప్రోత్సహించారు. ఒక సంవత్సరం కాలం జిల్లా అభివృద్ధికి తనతో కలిసి పనిచేసే అధికారులు అందర్నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రామ్ మోహన్ రావు, రమేష్ కుమార్, సీతారాం నాయక్, స్వరాజ్యలక్ష్మి, రాజేశ్వరి, నాగేందర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా విద్యుత్ తీగలు



**గుండుమాల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల పలుప్రాంతాల్లో పొలాలపై విద్యుత్ తీగలు ప్రమాద భరితంగా ఉన్నాయి చేతికి అందే ఎత్తులో ఉండడంతో రైతులు భయాందోళనకు గురౌతున్నారు గుండుమాల్ మండల కేంద్రానికి చెందిన ఒక మహిళా రైతు పొలంలో విద్యుత్ తీగలు వేలాడుతుండంతో పరిసర ప్రాంత రైతులు భయపడుతున్నారు విద్యుత్ స్తంభాలు దూర దూరంగా వేయడంతో మండలంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు వేలాడుతు కనిపిస్తాయి ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తాం : పొలాలపై విద్యుత్ తీగలు వెలడకుండా చర్యలు చేపట్టాం కొత్తగా విద్యుత్ స్తంభాలు రావాల్సి ఉన్నవి వచ్చిన వెంటనే సమస్య ఉన్న పొలం వద్ద స్తంభాలు ఏర్పాటు చేస్తాం భానోదయ్ విద్యుత్ ఎ ఇ గుండుమాల్

## క్రీడాకారుడుని సన్మానించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాలకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు ఖయ్యూం సౌత్ ఆఫ్రికాలో జరిగే కౌంటింగ్ క్రికెట్ ఎంపికైన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్రీడాకారుడు ని శాలువా కప్పి సన్మానించి జరిగినది. సౌత్ ఆఫ్రికాలో మంచి క్రీడా ప్రదర్శన చేసి భారతదేశానికి తెలంగాణ రాష్ట్రానికి గద్వాల ప్రాంతానికి క్రీడా రంగానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పి కోరారు. ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, రిజ్వాన్, ఫయాజ్, మోసింగ్, క్రికెట్ కోచ్ శ్రీను, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు తిలక్‌నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ రాష్ట్ర యువజన కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మూడో వార్డులో ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని తెలిపారు, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నట్లు కుడుముల చంద్రకాంత్ రెడ్డి పేర్కొన్నారు, ఆయన వెంట శ్రీకాంత్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని పెద్దాపూర్, ఉప్పరపల్లి గ్రామాలలో చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగినది. రెండు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో ఉండాలని, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యం పోషణ మరియు విద్య అందుబాటులో ఉంటాయని రెండు సంవత్సరాల పైబడిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరడం జరిగింది . కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ బిపాసా మరియు గ్రామ ప్రజలు, స్కూల్ టీచర్స్, అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ పాల్గొన్నారు.

# మోడీ పాలనలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించింది

### - బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరి నారాయణరెడ్డి, అట్లూరి రామకృష్ణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ల వికసిత్ భారత్ గరీబ్ కళ్యాణ్ సుపరిపాలనపై బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఫోటో ఎగ్జిబిషన్, లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో ప్రొఫెషనల్ మీట్ మరియు పాత్రికేయ సమావేశం అనంతరం నాగవరం నూతన పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ యూపీఏ పదేళ్ల కాలంలో కేంద్ర పన్నుల వాటా (టాక్స్ డివల్యూషన్ ఫండ్) కింద రాష్ట్రానికి 45,169 కోట్లు రాగా ఎన్డీఏ 10 ఏళ్ల హయాంలో 2,19,860 కోట్లు అందాయని యూపీఏ ప్రభుత్వం కన్నా 387% అధికమని దేశంలో 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలలో రాష్ట్రంలో జహీరాబాద్ లో 3,000 కోట్లతో పారిశ్రామిక స్మార్ట్ సిటీ నిర్మాణంలో ఉందని జాతీయ రహదారులు 1,50,000 కోట్లతో నిర్మాణంలో ఉన్నాయని రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లు, 10 డబ్లింగ్ ప్రాజెక్టులు ఫైనల్ లొకేషన్ సర్వేలో ఉన్న 30 కొత్త రైల్వే ప్రాజెక్టులు ఎం ఎం టి ఎస్ ఫేస్ టు రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్ట్ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ చర్లపల్లి సికింద్రాబాద్ నాంపల్లి లింగంపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికరణ ఇతర లైన్ల స్టేషన్ల నిర్మాణానికి మరియు మెట్రో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ మొత్తం కలిపి 1,21,782 కోట్లు నిధుల విడుదల జరిగిందని సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కారో హైదరాబాద్ కు 353 కోట్లు రామగుండం ఎన్టీపీసీ 1600 %వీజె% పవర్ ప్లాంట్ నిర్మాణానికి 11,000 కోట్లు దేశంలో అతిపెద్ద ఫ్లోటింగ్ రామగుండం 100 %వీజె% సోలార్ ప్లాంట్ నిర్మాణానికి 442 కోట్లు రామగుండం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి 6338 కోట్లు తెలంగాణ రైతులకు ఎరువులపై అందిన సబ్సిడీ 60000 కోట్లు 19 విడతల పియం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు 11,500 కోట్లు ప్రధానమంత్రి కృషి సంచాయోజన %ాదీ్స్ట% 11 ప్రాజెక్టులకు 1,245 కోట్లు నిధుల విడుదల చేయడం జరిగిందని ఇందులో దాదాపు75% పథకాల పనులు పూర్తయి 25% ముగింపు దశలో ఉన్నాయని తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు నిదర్శనం అని తెలియజేశారు. మరొక ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర నాయకులు అట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్రం రూపాయి పంపితే పావలా ప్రజలకు చేరేదని కానీ నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డైరెక్ట్ బెనిఫిషర్ ట్రాన్సర్ ద్వారా నేరుగా అకౌంట్లో చేరుతున్నాయని తెలంగాణ రాష్ట్రానికి 14 %ఁ%15 ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామీణ స్థానిక సంస్థలకు అందిన నిధులు12575 కోట్లు పట్టణ స్థానిక సంస్థలకు అందిన నిధులు 7071 కోట్లు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన 1196 కోట్లు బీబీనగర్ ఐయిమ్స్ 1366 కోట్లు సనత్ నగర్ ఏసిక్ మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి 2100కోట్లు జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి 6500 కోట్లు జాతీయ సామాజిక సహాయం 2000 కోట్లు ఉపాధి హామీ పథకం కింద 30000 కోట్లు ఐఐటి హైదరాబాద్ 2050 కోట్లు పీఎం శ్రీ స్కూల్స్ 543 పాఠశాలలకు 800 కోట్ల నిధులు కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం 135 కోట్లు సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం 1000 కోట్లు పీఎం మిత్ర మెగా టెక్స్టైల్ పార్క్ వరంగల్ 500 కోట్లు ఎస్సీల సాధికారికతకు 1,310 కోట్లు నూతన ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి 420 కోట్లు దివ్యాంగుల సాధికారకత కోసం 362 కోట్లు సాంస్కృతిక పర్యాటక అభివృద్ధి కోసం 1000 కోట్లు ఎన్ డిఆర్ యఫ్ డిఆర్ యఫ్ %ఁ% ఎస్ డిఆర్ యఫ్ కింద అందిన సహాయం 5000 కోట్లు జాతీయ ఆహార భద్రత చట్టం కింద 1.91 కోట్లకు పైగా లబ్ధిదారులకు సబ్సిడీతో కూడిన రేషన్ కోసం చేసిన ఖర్చు 30000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలకు అందించిన రుణాలు 10 లక్షల కోట్లు వివిధ సాధికారత పథకాల కింద తెలంగాణ ప్రజలకు సబ్సిడీతో అందించిన రుణాల మొత్తం 20 లక్షల కోట్లు గత 11 సంవత్సరాల కాలంలో వరి ధాన్యం సేకరణలో భాగంగా తెలంగాణ రైతులకు చెల్లించిన మద్దతు ధర మొత్తం 1,64,363 కోట్లు పత్తి పంటకు అందించిన కనీసం మద్దతు ధర 41,000 కోట్లు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడానికి మరియు పర్యాటక సామర్థ్యాన్ని పెంచడానికి దాదాపు 1000 కోట్లతో ప్రాజెక్టు చేపట్టడం జరిగిందని రామప్ప యూనిస్కో గుర్తింపు ఆలయ అభివృద్ధి కోసం 10 కోట్లు భద్రాచల ఆలయ అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద 42 కోట్లు అలంపూర్ జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం 45 కోట్లు నిధుల విడుదల జరిగిందని రానున్న మూడేళ్ల కాలంలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే రెండో స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి మున్నూరు రవీందర్ ఫోటో ఎగ్జిబిషన్%ఁ% ప్రొఫెషనల్ మీట్ కార్యక్రమాల కన్వీనర్, సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కడ గ్రామంలో ఏ రామన్ గౌడ్ ఉపాధ్యక్షులు బి కుమారస్వామి, ఏ సీతారాములు, ఏ సుమిత్రమ్మ,జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జి పెద్దిరాజు, అధికార ప్రతినిధులు తిరుమలేష్ మనివర్ధన్ కార్యదర్శి రామ్మోహన్ మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి ఖలీల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడాల గోపీనాథ్ యాదవ్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు క్రాంతి నాయుడు,బుచ్చిబాబు గౌడ్, తిరుపతిరెడ్డి, ముప్పూరు చెన్నయ్య,విష్ణువర్ధన్ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మధుసూదన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు తంతోజు నవీన్ చారి,రాయన్న సాగర్, విజయ సాగర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎద్దుల రాజు, వాకిటి సుదర్శన్, సత్యనారాయణ, రాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పర్యటించారు. మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గాదిర్యాల్ చౌదర్పల్లి పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను హైమాక్స్ లైట్లు హెల్త్ సెంటర్లను సిసి రోడ్లను అంగన్వాడి భవనాన్నికి భూమిపూజ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పాలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అర్హులైనవారికి ఇందిరమ్మ ఇండ్లను రాజీవ్ యువ వికాసం మంజూరు చేస్తామన్నారు. గాదిర్యాల్ గ్రామంలో గత 8 నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న చాకలి హన్మంతు సోమవారం ఉదయం11. గంటలకు గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి. కుటుంబాని పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే.ఎం నారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం రాఘవేందర్. రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎంపీపీ శాంతి బాయ్. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి. పంచాయతీ సెక్రెటరీ హాజీ. ముకుంద. యాదయ్య. కేశవులు. బాలరాజ్. బుద్దయ్య. శ్రీనివాసులు. జి లక్ష్మీకాంత్ రెడ్డి, గోపాల్. రవి. జి చంద్రయ్య,ఎం గోపాల్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు ఈ నెల 18న మక్తల్ మండల స్థాయి ఎంపిక పోటీలు మక్తల్ మినీ స్టేడియంలో నిర్వహించబడునని మక్తల్ మండల విద్యాశాఖాధికారి, అనిల్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్న పాఠశాలల బాలబాలికలకు 8, నుండి 9 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారికి టి.ఎస్ స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశం కొరకు తొమ్మిది క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి క్రీడానైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయి ఎంపికలకు పంపడం జరుగుతుందని, క్రీడల్లో ఆసక్తి గల ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. 4వ తరగతి ప్రవేశాల కోసం వచ్చే బాలబాలికలు 1సెప్టెంబర్ 2016, 30 ఆగస్టు 2017 మధ్యన జన్మించి ఉండాలని, వయస్సు ధృవీకరణ పత్రము బోనఫైడ్, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు.ప్రతీ పాఠశాల నుండి ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను పంపాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ స్కూల్ ఎంపిలలో పాల్గొను బాలబాలికలు ఈనెల 18 ఉదయం 9గంటలకు మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్ కు వచ్చి స్కెక్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, రిటైర్డ్ పి.ఈ.టి దగ్గర తమ వయస్సు ధృవీకరణ పత్రముతో రిపోర్ట్ చేయాలని తెలిపారు.మిగత వివరాల కొరకు సెల్ నెం. 7702713139 కు సంప్రదించాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
17 జూన్ 2025

## 19నచలో హైదరాబాద్

**విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ సన్మాన సభ**
**ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ**



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** వికలాంగుల హక్కుల కోసం కృషి చేసిన మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పొందిన సందర్భంగా ఈ నెల 19న విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ తెలిపారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పిఎస్) ఆధ్వర్యంలో జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్పీ కార్యాలయం ఆవరణలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు మాదిగ నాయకత్వంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం, వారి పెన్షన్లు పెంచడం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎన్నో పోరాటాలు చేసి పెన్షన్లు పెరిగే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేసి వారికి తోడు నిలిచారని అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఇవ్వడం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ తెలుపు మేరకు ఈనెల 19న హైదరాబాదులోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో మందకృష్ణ మాదిగకి భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అట్టి కార్యక్రమానికి మహబూబ్నగర్ జిల్లాలోని వివిధ గ్రామ,మండల,నియోజకవర్గాల నుండి వికలాంగులను తరలించడానికి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల ప్రధాన నాయకత్వం వారికి అన్ని వసతులతో కూడిన ప్రయాణాన్ని ఏర్పాటు చేసి వారి గమ్యస్థానాలకు చేరేవరకు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చుళ్ళ వినోద్ కుమార్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిచ్య నాయక్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ ,మహిళా జిల్లా అధ్యక్షురాలు పద్మ , నర్సిములు, జేఏసీ నాయకులు దానం హరిబాబు, మధుబాబు,రాము, రమేష్,మల్లేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవితకు సర్కార్ బడి

**- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢి.శేఖర్, నల్లే శివరాజ్**



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడుల్లో మెరుగైన విద్య అందించడానికి పెద్ద ఎత్తున కార్యచరణ చేపట్టి అన్ని రకాల వసతులు కల్పిస్తుంది. దానికి తోడు ఉపాధ్యాయులతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మన ఊరి సర్కారు బడిలోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ముడుమాల్ ,కున్సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్,నల్లే శివరాజ్ అన్నారు. సోమవారం సూర్య దినపత్రికతో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో సామర్థ్యాన్ని బట్టి వారిలో రాయడం, చదవడంలో నైపుణ్యాలు మెరుగుపరుచుకునేందుకు దోహదపడతాయన్నారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాడి బాట కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని పురవీధుల్లో ఇంటింటికి వెళ్లి ఐదేళ్లు నిండిన పిల్లలను బడిలో చేర్పించడమే కాక చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి వారిని బడిలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల ఉపాధ్యాయు బృందం మాట్లాడి సర్కార్ బడిలో ఉండే నాణ్యత,నూతన విద్యా ప్రమాణాల గురించి అవగాహన కల్పించారు. సర్కార్ బడిలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో, విశాలమైన తరగతి గదులు,నూతన విద్యా ఒరవడితో చిన్నారులకు భోధన అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా సులభతరంగా విద్యార్థులకు అటు వెనుకబడిన విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించేందు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులో పోషకాహార లోపం కలగకుండా పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం విద్యార్థుల ఉదయం ఈ స్కూలుకు రాగానే రాగి జావా ఇస్తారు. సన్నబియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తూ, మెనూ ప్రకారం ప్రతి రోజూ పౌష్టికాహారంతో కూడిన రూచికరమైన నాణ్యమైన భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్, రెండు జతల ఏక రూప దూస్తుల, ఇప్పటికే పాఠశాల పునః ప్రారంభం అనంతరం ఒక జత యూనిఫాం అందజేశమన్నారు.

## ప్రతి ప్రభుత్వశాఖ పరిధిలో పచ్చని చెట్లు పెంచాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** మన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ పరిధిలో పచ్చని మొక్కలు పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వనమహోత్సవ కార్యక్రమంలో ఆయా శాఖలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మొక్కలు పెంచాలన్నారు. అగ్రికల్చర్ 0.86 పశుసంవర్ధక శాఖ 0.01 డిఆర్డిఓ 8.66 ఎలక్ట్రికల్ 0.01 ఎక్సైజ్ 0.25 ఫారెస్ట్ 043 హార్టికల్చర్ 1.23 మున్సిపాలిటీలు 3.87 మొత్తం 15.41 టార్గెట్ నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం సత్వర న్యాయం చేయాలి. డిఎస్పీ లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాధితులకు సత్వర న్యాయం చేయాలని నారాయణపేట డిఎస్పీ లింగయ్య అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణిలో నారాయణపేట కార్యాలయంలో డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నలుగురి అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందే విధంగా చూడడం జరుగుతోందని డీఎస్పీ గారు తెలిపారు. పోలీస్ స్టేషన్ కి, పై ఆఫీసులకి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని డీఎస్పీ కోరారు.

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన ప్రభుత్వం అందిస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గట్టు శ్రీనివాసులు, అగ్రిప్ప, వేణాచారి లు అన్నారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాటలో భాగంగా మండల పరిధిలోని కొంకనివాని పల్లె గ్రామానికి చెందిన విద్యార్థులను 6వ, తరగతిలో అడ్మిషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలలో అన్ని వసతులతో కూడిన సౌకర్యాన్ని విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పాఠశాలల ప్రారంభం రోజుననే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించేటట్లు ఉపాధ్యాయులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, సునీత, వైడూర్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన స్వాగతం



**కృష్ణ మేజర్‌న్యూస్:** పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ ఆధ్వర్యంలో సోమవారం అంగన్వాడి కేంద్రం నుండి ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులకు పాఠశాల బృందం , విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. బ్యాండ్ మేళాలతో, విద్యార్థులపై పుష్పాలు చల్లుతూ , అందంగా బెలూన్లతో ముస్తాబు చేసిన తరగతి గదిలోకి చిన్నారులను ఆహ్వానించి డిజిటల్ టీవీ ద్వారా మొదటి రోజు బోధన అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, అశోక్, అంగన్వాడి టీచర్ అనిత, స్వీపర్ రేణుక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ 6వ వార్డు అంగన్వాడీ సెంటర్ లోబడిబాట కార్యక్రమం



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీ నగర్ 6వ వార్డు అంగన్వాడీ సెంటర్‌లో సోమవారం రోజు అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూపర్వైజర్ జ్యోతి,మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలొనె విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుంది అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సుప్రవైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ శారదా, జ్యోతి పిల్లల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలీ. ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా పోలీసు కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది భాదితుల సమస్యలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. సోమ వారం ప్రజావాణిలో మొత్తం 18 ఫిర్యాదులు, 09 భూ ఫిర్యాదులు, 07 పరస్పర గొడవలు, 02 భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి తహాశీల్దార్ జేకె మోహన్




**మదనాపురం మేజర్ న్యూస్:** రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకో వాలని తహాశీల్దార్ జేకె మోహన్ అన్నారు.మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో సోమవారం నాడు భూ భారతిపై చేపట్టిన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన భూ భారతి భూహక్కుల రికార్డులపై రెవెన్యూ సదస్సులో బాగంగా ప్రజల భూమి పాస్ బుక్లో పేర్లు,ఇంటిపేరు, తండ్రి,భర్త పేర్లు గాని తప్పుగా ఉన్న వారు దరఖాస్తులు సమర్పించాలన్నారు.విరాసత్ భూములు, పట్టా భూములు ఉండి భూమి పాస్ బుక్లో ప్రభుత్వ భూమి అని ఉంటే వాటిని కూడా సరి చేసుకోవచ్చున్నారు. భూములలో, సర్వే నంబర్లలో ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులను అడిగి పరిష్కారించుకోవాలని సూచించారు. ఆర్ఐ రాజేశ్వరి, సర్వేయర్ సుచరిత,భూ భారతి ఆపరేటర్ శ్రీదర్,జూనియర్ అసిస్టెంట్ సుమతి, రైతులు పాల్గొన్నారు.

## పేటలో కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** న్యాయవాది మాజీ బార్ అసోసియేషన్ కోశాధికారిపి నారాయణ ను కిడ్నాప్ చేసి హత్యాయ త్నానికి పాల్పడడాన్ని నిరసిస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతు న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరిగి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయ వాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శిఅమిరొద్దిన్,కోశాధికారి కృష్ణ గౌడ్, న్యాయవా దులు పాల్గొన్నారు.

## మంత్రినీ కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**నర్వ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య సంపద క్రీడ, యువజనశాఖ మంత్రివర్యులుగా హైదరాబాదులోని సెక్రటేరియల్‌లో సోమవారం అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు(తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు) డాక్టర్ వాకిటి శ్రీహరి సెక్రటేరియట్లో ప్రత్యేక చాంబర్లో పూజా కార్యక్రమాన్ని చేశారు. మండలం నుండి సోమవారం రోజు నాయకులు వెల్లి పూజా కార్యక్రమంలో పాల్గొని మంత్రికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి. రవీందర్ రెడ్డి. శరణప్ప. గొల్ల అయ్యలప్ప యాదవ్ ఎల్కే మహేష్. వివేక్వర్ధన్ రెడ్డి. కట్ట రాములు సంజీవరెడ్డిలు. సద్దలి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన నిధికి రూ.50 వేల వితరణ



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన నిధికి గాను గట్టు మండలం బోయలగూడం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చంద్రశేఖర్ రెడ్డి శారదమ్మ స్మారకార్థం ఆయన కుమారుడు సురేందర్ రెడ్డిగారు సోమవారం రూ 50,000 దేవాలయానికి విరాళం అందజేశారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి దాతలకు దేవాలయ సిబ్బంది,అర్చకులు స్వామివారి శేష వస్త్రం, పుస్తకాన్ని బహుకరించారు.

## నూతన ఎస్సై విజయ భాస్కర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణానికి సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. అచ్చంపేట పట్టణానికి నూతనంగా వచ్చినా ఎస్ ఐ విజయ భాస్కర్ ని కలిసిన వారిలో విజయ డైరీ చైర్మన్ అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు దొడ్ల నర్సయ్య యాదవ్, అచ్చంపేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్ , ఐ ఎన్ టీ యూ సి అచ్చంపేట పట్టణ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష, తాలుక ఉపాధ్యక్షులు శ్రీ రామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, చక్రూ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్, శంకర్, రమేష్, రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 55 ఫిర్యాదులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాగపూర్ గ్రామంలో 19 న మహా యోగ కార్యక్రమం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఈ నెల 19 వ, తేదీన మహా యోగ కార్యక్రమం నిర్వహితున్నట్టు నిర్వాహకులు గ్రామ మాజీ సర్పంచ్ పాపులు, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్బంగా పాపులు మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో యోగ శిక్షణ కార్యక్రమలు నిర్వహించడం చేశామని, జూన్ 21 తేదీన ప్రపంచ యోగ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 19 న నాగపూర్ గ్రామీణ శిక్షణ కేంద్రంలో రేవల్లి మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 1000 నుంచి 1500 మందితో మహా యోగ కార్యక్రమం యోగ ప్రాబారి (శిక్షణ నిపుణులు) శ్రీను నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని ఉన్నత అధికారులు అందరూ పాల్గొనాలని, కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని పాపులు తెలిపారు.ఈ కార్యక్రమం లొ నాగపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పాపులు, ఎంపీటీసీ దొడ్డి శ్రీశైలం. దొడ్డి రాములు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి
## జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కొత్తగాపట్టాదారు పాసుపుస్తకాలు తీసుకున్న రైతులు రైతు భరోసా (వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం) కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకం గల రైతులు అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయిన జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ పత్రాలను వారి వారి గ్రామ క్లస్టర్ అధికారి అయిన వ్యవసాయ విస్తరణాధికారికి ఈనెల 20 తేది వరకు సమర్పిం చవచ్చని తెలిపారు. భూ భరతి (ధరణి) పోర్టల్ లో నమోదు అయిన డిజిటల్ సంతకం గల రైతులు మాత్రమే అర్హులు అని రైతుబంధు ప్రయోజనం పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.

## నీట్. పరీక్ష ఫలితాల్లో మార్కులు తక్కువ వచ్చాయని మనస్తాపంతో విద్యార్థినీ ఆత్మహత్య..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారాయణపూర్ తండాకు చెందిన ఇస్లావత్ శ్రావణి ( 19) ఆదివారం వెలువడిన నీట్ పరీక్ష ఫలితాలలో మార్కులు తక్కువగా వచ్చాయని ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన విరాల ప్రకారం. నారాయణపూర్ తండాకు చెందిన ఇస్లావత్ పాండు . చిట్టిల కూతురు. శ్రావణి. చైతన్యపురి అపోలో ఇనిస్టిట్యూట్లో. లాంగ్ టర్మ్ నీట్ పరీక్ష కోసం శిక్షణ శిక్షణ తీసుకొని పరీక్ష రాసింది. ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో మార్కులు తక్కువగా రావడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. వ్యవసాయ పొలానికి వెళ్ళిన తల్లిదండ్రులు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో ఉరివేసుకొని విగతగా పడి ఉన్న కూతురు శ్రావణి చూసి స్థానికులతో కలిసి మృతదేహాన్ని కిందకి దించారు. చేతికొచ్చిన కూతురు ఆత్మహత్య పాల్గొనడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి 20 ఫిర్యాదులు. జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో పిర్యాదు దారులు తమకు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరుగలేదని భావించినప్పుడు తమ సమస్యను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవచ్చి అనీ జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. ప్రజావాణి సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి 20 పిర్యాదులు రాగా వాటినీ డి. ఎస్పీ, సర్కిల్ అధికారుల సమక్షంలో ఎస్పీ అర్జిదారుల నుండి స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి సంబంధిత పిర్యాదుల పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించడం తో పాటు ఆయా పిర్యాదుల విచారణ , చేదన కై పలు సూచనలు చెయ్యడం జరిగింది. వచ్చిన పిర్యాదుల పై ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై రిపోర్టు పంపాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వచ్చి పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి -12 పిర్యాదులు, ప్లాట్స్ కబ్జా కు సంబంధించి - 04 పిర్యాదులు, గొడవకు సంబంధించి - 01, గర్ల్ మిస్సింగ్ కు సంబంధించి - 01 , ఇతర అంశాలకు సంబంధించి- 02 పిర్యాదులు రావడం జరిగింది.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఆశీర్వచనం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలకృష్ణ గురుస్వామి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** సెక్రటేరియట్ లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా వాకిటిశ్రీహరి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ గురుస్వామి ఈ కార్యక్రమంలో కొత్తకోట మదనాపురం మండలాల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు, నరేష్, భాస్కర్ రెడ్డి, రవి రెడ్డి, సంతోష్ రెడ్డి, గుంత మన్దీప్, గుంతకల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు ఎంతో మేలు.
## తాహసిల్దార్ ఇబ్రహీం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు గ్రామంలో భూ భరతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో విచారించి పరిష్కారం చేస్తామని ఆయన వెల్లడించారు. గుండూరు గ్రామంలో దాదాపు 42 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రవూఫ్, రోహిత్ రెడ్డి, శేఖర్, విష్ణు, సర్వేయర్ హరీష్ రెడ్డి, జహంగీర్ లు పాల్గొన్నారు.

## రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి



**నవాబుపేట్ మేజర్న్యూస్:** రాష్ట్రంలోని రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని నవాబుపేట్, లింగంపల్లి, రుద్రారం గ్రామాలలోని రైతు వేదికలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కూలంకుషంగా వివరిస్తూ రైతులతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల ఏఎంసి చైర్మన్ హరలింగం,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్, ఏపీఎం జీవరత్నం, ఏఎంసి డైరెక్టర్లు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.ఆనంద్, ధర్మేందర్, మౌనిక, గౌతమి, బి.ఆనంద్, మణికంఠ కాంగ్రెస్ నాయకులు యాదయ్య,చిర్ప సత్యం,ఎరుకలి రాము, సంతోష్ నాయక్, నర్సింలు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించిన రైతులు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరు, పామిరెడ్డి పల్లె, నందిమల్ల గ్రామాలలో ఏర్పాటుచేసిన రైతు వేదికలలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు సూచించిన విధానాలను రైతులు వీక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసిన భాగంలో మండల పరిధిలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో ఏర్పాటుచేసిన సీఎం వీడియో కాన్ఫరెన్స్ ను రైతులు వీక్షించారు. రైతు భరోసా, రైతుబంధు పథకాలపై రేవంత్ రెడ్డి రైతులకు ప్రారంభిస్తూ ప్రత్యక్ష సంభాషణను రైతులు విన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏవో అరవింద్, వ్యవసాయ విస్తరణ అధికారులు హరిత, కిషోర్ రెడ్డి, నందిమల్ల రైతు వేదికలో ఏ ఈ ఓ మల్లేష్, పామి రెడ్డి పల్లెలో శివకుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు దుస్తులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని గ్రామంలో ని అజ్జకొల్లు గ్రామంలో ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించి , పుస్తకాలు, బట్టల పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యం, జయ చందర్, లింగేష్, షకీల్, సత్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ మరియు మద్వేషుల మృతి యూనివర్సిటీకి తీరని లోటు - వీసి జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** సోమవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవన్ లో ఇటీవల మృతి చెందిన వినోద్ మరియు మద్వేష్ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ఉపకులపతి జిఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ,వినోద్ మరియు మద్వేష్ ల మృతి యూనివర్సిటీకి తీరని లోటని, పని విషయంలో ఇద్దరు కూడా చిత్తశుద్ధిగా పనిచేసే వారని, వినోద్ తెలంగాణ ఉద్యమంలో చాలాయాక్టివ్‌గా పనిచేశారని అన్నారు. ప్రతి సమస్యల్లో పరిష్కార దిశగా పనిచేసేవాడని, మద్వేష్ ఓయూ పీజీ సెంటర్ ఉన్నప్పటి నుంచి ఇప్పటివరకు పని చేస్తున్నారని, రికార్డ్స్ మెయింటెన్ చేయడంలో మద్వేష్ దిట్ట అని, వారి వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని, ఆర్థికంగా వారి కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు మాట్లాడుతూ ,ఒకే రోజు ఇద్దరు ఉద్యోగులు చనిపోవడం చాలా బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతరులు వారి వారితో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా చంద్ర కిరణ్ ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శాంతి ప్రియ ,ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రవికాంత్ ,డాక్టర్ కరుణాకర్ రెడ్డి ,వివిధ విభాగాల అధిపతులు,బోధన బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి - అక్రమంగా పుస్తకాలను విక్రయించవద్దు




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం %ణజుూ% రమేష్ కుమార్ కీ ప్రైవేటు పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అక్రమంగా పుస్తకాలను విక్రయించవద్దు అని వినతిపత్రం అందజేశారు. నగర సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో పూర్తిగా విద్య ఒక వ్యాపారం అయిపోయిందిని ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకుండా విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని,పుస్తకాలు యూనిఫామ్ పేరుమీద ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో విచ్చలవిడిగా అధిక ధరలకు పుస్తకాలు యూనిఫాంలు విక్రయిస్తున్నారన్నారు. నగరంలో కొన్ని పాఠశాలలకు అనుమతి లేకుండానే నడిపిస్తున్నారని వెంటనే ఎంఈఓ చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు చేపట్టానిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ధర్నాలకి ముట్టడిలకి వెనక్కి పోమని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్, కాలేజ్ ప్రెసిడెంట్ శివ, ప్రదీప్, వెంకటేష్ ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయుడు స్కూల్ బ్యాగ్ లు వితరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉపాధ్యాయ విధులను నిర్వర్తిస్తున్న చింతకుంట రామ్ కిరణ్ తన సొంత నిధులను వెచ్చించి, తను పనిచేసే పాఠశాల 180 మంది విద్యార్థిని విద్యార్థులకు 25 వేల రూపాయల విలువ గల స్కూల్ బ్యాగ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత చేతుల మీదుగా గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయ బృందం సమక్షంలో అందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత మాట్లాడుతూ... తను పని చేస్తున్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించడానికి సహృదయంతో ముందుకు వచ్చిన ఉపాధ్యాయుడు చింతకుంట రామ్ కిరణ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి,అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు కుమార్ ప్రహ్లాద్, మంజులత, దివ్యజ్యోతి, ఆంజనేయులు, వరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం మరియు పాఠశాల ఉపాధ్యాయులు చొరవ తీసుకుని విద్యార్థులకు అవసరమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పాఠశాల మాజీ చైర్మన్ మహమ్మద్ రఫీ ఫస్ట్ క్లాస్ మరియు సెకండ్ క్లాస్ విద్యార్థులకు పలక మరియు బలపం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలమురళి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశన్న, పంచాయతీ కార్యదర్శి వై. కనకప్ప మరియు పాఠశాల ఉపాధ్యాయులు ,పాఠశాల చైర్మన్ జీడి అనిత పలకల పంపిణీ చేసి అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.

## ఘనంగా రైతు నేస్తం కార్యక్రమం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో మండల పరిధిలోని లోకుర్తి క్లస్టర్ లోని రైతులు వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పిన విషయాలు ఆసక్తిగా వినడం జరిగింది. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలు, రైతు భరోసా, రుణ మాఫీ, ఉచిత కరెంటు, రైతు భీమా, మద్దతు ధర మొదలగు వాటి గురించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రులు మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎంపీడీఓ సాయి లక్ష్మి, ఏ. ఈ. ఓ. అజయ్ కుమార్ , రైతులు రవీందర్ రెడ్డి, జోగిరాజు, భీమ్ రెడ్డి, గోపాల్ రెడ్డి,లక్ష్మీ, పెంటమ్మ మరియు రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠశాలకు బహుమతి ప్రదానం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని 1999 – 2000 వ సవంత్సరం ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకొని ,కృతజ్ఞతాపూర్వకముగా ఆరు ఫీట్ల బీరువా బహూకరించినారు. మాకు విద్యా బుద్ధులు నేర్పిన మా గురువులందరికీ ఋణపడి ఉన్నాం అని విద్యార్థులు తెలపగా ఉపాధ్యాయులు వారిని ఆశీర్వదించి, అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆ బ్యాచ్ స్టూడెంట్ లకు పి ఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బంది మరొక్క సారి ధన్యవాదములు తెలియజేశారు.

## భూ సమస్యలను పరిష్కరించుకోండి - తహసిల్దార్ బాకారము శ్రీనివాస్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రైతులు తమ భూములకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సుల ద్వారా తమ సమస్యలకు దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దార్ బాకారము శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ధర్పల్లి గ్రామంలో 27, గురుకుంట గ్రామంలో 18 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి సువర్ణ,ఆర్ఐలు రామాంజనేయులు,గాయత్రి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,ఆయా గ్రామాల రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు గృహ నిర్మాణం : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు సోమవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సహకారంతో ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉప్పల చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిరుపేద ఇద్దరు ఆర్యవైశ్యులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, అల్లుడు కృష్ణ, కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘం నాయకులు గందె రవి, బచ్చు మురళి,రాము, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది : తాసిల్దార్ నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేవులపల్లి, బూరెడ్డి పల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మొత్తం 13 దరఖాస్తులు స్వీకరించారు భూ సమస్యల పరిష్కారానికి ధరణి లో ఉన్న లోటుపాట్లను సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తాము. రికార్డులలో అవకతవకలను సరి చేస్తాము. ప్రస్తుత ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చింది ఈ పథకంలో నైనా ప్రయోజనం చేకూరుతుందా లేదా అనేది రైతుల సందేశాలు వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపిస్తామని తాసిల్దార్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రైతులు భూభారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాజ గణేష్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి కార్యక్రమంలో పాల్గొని తాసిల్దార్ మాట్లాడారు. భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం రైతుల నుంచి రెవెన్యూ అధికారులు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనీమిరెడ్డి. రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సూర్యచంద్ర ఫౌండేషన్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలో చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన డి.వెంకటేష్( 46) కుటుంబ సభ్యులకు సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తూ కుటుంబానికి ముందు ముందు ఆదుకుంటామని భరోసా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలి
### -ఎంపీడీఓ జయరాం నాయక్



నవాబుపేట్ మేజర్ న్యూస్: వర్షాకాలంలో వ్యాపించే అతిసార, కలరా, రక్త విరోచనాలు, పోలియో, జాండీస్, టైఫాయిడ్, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా,మెదడువాపు వంటి వ్యాధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోని ప్రజలకు తెలియజేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ జయరాం నాయక్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు వర్షాకాలం వ్యాపించే వ్యాధుల నివారణ చర్యలకు సంబంధించిన ఫ్లెక్సీలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ భద్రూ నాయక్, మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యలకుపరిష్కారం
### ముగిసిన రెవెన్యూ సదస్సులు
### మండలములో 900 దరఖాస్తులు చేసుకున్న రైతులు



వంగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నిర్వహించిన చివరి రెవెన్యూ సదస్సుతో శుక్రవారం నాటికి మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయి. మండలంలో ఈనెల మూడవ తేదీ నుండి 16వ తేదీ వరకు భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో వివిధ రకాలైన భూ సమస్యలపై రైతులు దాదాపుగా 900 దరఖాస్తులు ఇచ్చారని తాహసీల్దార్ మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డుల ప్రకారం పరిశీలించడం జరుగుతుందన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో విచారించి పై అధికారులకు అందజేసి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు తగిన పరిష్కారం చూపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ ఆర్ ఐ లు సుధ వసీం రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బస్సు చార్జీలు తగ్గించాలని ధర్నా-నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్



మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ పాలమూరు జిల్లా కేంద్రంలో సోమవారం న్యూ బస్టాండ్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బదిగే శివ ప్రసాద్ మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం ఆర్ టీ సి బస్సు చార్జీలు, మరియు విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వివిధ గ్రామాల నుండి జిల్లా కేంద్రంలో ఉన్న కళాశాలలకు వచ్చి చదువుకోడానికి ఆర్ టిసి బస్సుల ద్వారా సులువుగా ఉంటుందని, తల్లితండ్రులపై అధిక భారం పడదు అని, విద్యార్థినీ , విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారు . రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని. డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యురాలు సౌమ్య, పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, సాయి, అరవింద్, మహేష్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి.
### ప్రజావాణికి 55 ఫిర్యాదులు.
### జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్.



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అధికారాలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు నేరుగా జిల్లా కలెక్టర్ కు పలు వినతులను అందజేశారు. మొత్తం 55 ఫిర్యాదులు అందగా వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలోనే వనపర్తి జిల్లాలో అత్యధికంగా వరి కొనుగోలు చేశాం
### - ఖరీఫ్‌లో వరి పండించే రైతులు సన్న రకం వడ్లు మాత్రమే పండించాలి
### - రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : ఈ యాసంగి సీజన్ లో ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా వరి కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ, పిడిఆర్‌డిఓ మార్కెటింగ్ కోఆపరేటివ్ అధికారులతో వరి కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలో మునుపెన్నడు లేని విధంగా ఈ యాసంగిలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోనే గరిష్ఠంగా 2,77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం గొప్ప విషయమని, ఇందులో పాలుపంచుకున్న అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లను ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈసారి కొనుగోలు విషయంలో ఎదురైన సమస్యలను రాబోయే రోజుల్లో పునరావృతం కాకుండా ఇప్పటి నుంచే వచ్చే సీజన్ కు శిక్షణలు ఇచ్చి సమాయత్తం కావాలని ఆదేశించారు. ముఖ్యంగా కొనుగోలు నిర్వహణలో సరిగ్గా పనిచేయని కొనుగోలు కేంద్రాలను గుర్తించి వాటి స్థానంలో ఇతరులను నియమించే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను, రైతులను శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లాకు అవసరమైన మేరకు ప్యాడీ క్లీనర్ లు కొనుగోలు చేసి సిద్ధంగా పెట్టాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ప్యాడీ క్లీనర్ లు పెట్టిన చోట రైతుల నుంచి క్వింటాలుకు ఒక కిలో కూడా తరుగు తీయలేదని ఈ విషయాన్ని రైతులకు అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. ఈ యాసంగిలో 43,319 మంది రైతుల నుండి 2, 77,461 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. ఇందుకు గాను రూ. 554 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులు వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఒకవేళ వరి పంట సాగు చేస్తాము అంటే అది సన్న రకం ధాన్యం మాత్రమే సాగు చేసే విధంగా రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. 2023- 24 తో పాటు యాసంగి ధాన్యం మిల్లింగ్ చేసి ఎఫ్‌సిఐకి అందించే విధంగా మిల్లర్ల పై వత్తిడి తీసుకురావాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. పెండింగ్ బకాయిలు జులై మాసం చివరి వరకు పూర్తి చేసే విధంగా చూడాలని అదేవిధంగా ఇప్పుడు ఇచ్చిన ధాన్యాన్ని రాత్రి పగలు మిల్లింగ్ చేసి సకాలంలో ధాన్యం అప్పగించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోను ఉదాసీనతకు అవకాశం ఇవ్వవద్దని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పిడి డిఆర్డిఓ ఉమా దేవి, కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారి డి.యం జగన్మోహన్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య
### రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్

చారకొండ: మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో కలిసి చర్చించారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్లం పాఠ్యాంశాలను చదివించి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొన్నారు. విద్యార్థుల సంఖ్య, తదితర సౌకర్యాలపై జీహెచ్ఎం భగవాన్ రెడ్డిని అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో చారగొండ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యావిధానం తదితర సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకరావడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఆర్ ప్లాంట్, ప్లే గ్రౌండ్, మూత్రశాలలు, మరుగ దొడ్లు తదితర సౌకర్యాలపై అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేసేవిధంగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వానం
### జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు

గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: 2025 విద్యా సంవత్సరానికి (స్ప్రింగ్ సీజన్) గాను మైనారిటీ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించడానికి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం క్రింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత ఉన్న విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ www.Telangana epass.chg.gov.in నందు ఈ నెల 30 వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు డిగ్రీ (ఇంజనీరింగ్) లో 60%మార్కులు, డాక్టరేట్ (పి హెచ్ డి) చేయాలనుకునే విద్యార్థులు పి.జిలో 60%మార్కులు ఉండి విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులను జూలై 31వ తేదీలోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, ఐడి ఓసి కాంప్లెక్స్ నందు సమర్పించగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరములకు 8099059007 నెంబరు సంప్రదించాలని కోరారు.

## రైతులకు రైతు భరోసా గురించి అవగాహన



కోయిలకొండ మేజర్ న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా గురించి రైతులకు రైతువేదికలలో అవగాహన కల్పించారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆర్డిఓ నవీన్ కుమార్ హాజరయ్యారు. రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ గణేష్, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు విక్రమ్ తేజ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిమిరెడ్డి ,మోహన్ రెడ్డి ,రామస్వామి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యా దులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లకు అర్జీలను సమర్పించారు. కాగా, ఫిర్యా దులను పెండింగ్ లో పెట్టకుం డా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 19 వరకు డిగ్రీ చివరి విడత అడ్మిషన్స్

మక్తల్ మేజర్ న్యూస్ : డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దోస్త్ 2025 మూడవ, చివరి విడత ద్వారా ఈనెల 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. మొదటి, రెండో విడతలో సీట్లు పొందని వారు, ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ముఖ్యంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో పాస్ అయిన వారు వెంటనే ఈ నెల 19 లోపు రిజిస్ట్రేషన్ చేసుకొని వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవాలని తెలిపారు. వివరాల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కోరారు. 8374374053, 9848983827.

## ఈ రోడ్డులో ఎక్కడ చూసినా గుంతలే..!



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మైలగడ్డ స్టేజి నుంచి గంగన్ పల్లె, పాతపాలెం ఈర్లబండ, నీలహల్లి తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలో చాలా చోట్ల గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా రోడ్డు మార్గం ఉంది. చాలా రోజుల క్రితం నుంచి ఇలానే ఉందని రైల్వే మార్గం బ్రిడ్జి దగ్గర ఏర్పడిన గుంతల కారణంగా ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణం చేసే వారు ప్రమాదాల గురై అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు కోరారు.

## రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మద్దతు ధరల మీద స్పష్టమైన విధానం

### - ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా, సోమవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామంలో రైతు వేదిక నందు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచకుళ్ళ రాజేష్ రెడ్డి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చేపట్టిన "రైతు మనోభావాల అధ్యయనం"లో భాగంగా జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. మద్దతు ధరల మీద స్పష్టమైన విధానం, తగినవేళ పంట సలహాలు, ఉచిత విత్తనాల పంపిణీ లాంటి చర్యలు తీసుకుంటున్నాం. ఈ వేదికల ద్వారా రైతుల నుండి నేరుగా స్పందన తీసుకోవడం వల్ల మేము పక్కా కార్యాచరణ రూపొందించగలుగుతున్నాం." ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మండల తహసీల్దార్‌లు, మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతుల్లో విశ్వాసాన్ని నింపినదిగా అధికారులు తెలిపారు.

## విజయవంతమైన ఉచిత హెల్త్ క్యాంప్

### - కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** మాజీ మంత్రి డాక్టర్ సి .లక్ష్మారెడ్డి సతీమణి దివంగత చర్లకోల శ్వేతారెడ్డి జ్ఞాపకార్థం సోమవారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం అయింది. జడ్చర్ల మండల పరిధిలోని కొడుగల్ గ్రామంలో ఏర్పాటుచేసిన ఈ ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరాన్నీ మాజీ మంత్రి డా .లక్ష్మారెడ్డి ప్రాంభించినారు. ఎస్‌విఎస్ హస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈశిబిరంలో జనరల్ సర్జరీ, గైనిక్, ఆప్తమలోజి, పర్మాణలోజి, పెడియాట్రిక్స్, అర్థపెడిస్, డర్మాటలోజి, ఈఎంటికి సంబంధించిన సేవలను దాదాపు 450 మందికి అందించారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. దాదాపు16 మందికి కంటి పరీక్షలు నిర్వహించి శుక్లలకు సర్జరీ అవసరమని గుర్తించారు. వీరికి ఎస్‌విఎస్ హస్పిటాల్‌లో సోమవారం సర్జరీ చేస్తామన్నారు. అదేవిధంగా గంగాపూర్ అవుతా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రతాప్ చౌహన్ కొడుగల్ గ్రామంలో ఇటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ నిర్వహించి దాదాపు100 మందికి క్షయ (టీ బి) పరీక్షలో చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని మీకేమంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# బసవేశ్వరుడు భావితరాలకు స్ఫూర్తి ప్రదాత

### - మహబూబ్‌నగర్‌లో వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలోశ్రీ అది జగద్గురు పంచమాచార్య యుగామనోత్సవం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** వాసవి కల్యాణ మండపంలో జరిగిన వేడుక ల్లో పాల్గొన్న ఎంపీ డీకే.అరుణ స్థానిక బీజేపీ నేతలతో కలిసి సోమవారం బసవేశ్వరుని ప్రత్యేక పూజకార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఎంపీ డీకే అరుణను ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు సన్మానించారు.వేడుకల్లో ప్రత్యేకంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ,సమాజంలో అసమనతలు లేకుండా చేయాలన్న లక్ష్యంతో బసవేశ్వరుడి చేసి కృషి మరువ లేనిది అన్నారు. కుల మత భేధం లేకుండా అందరూ సమానమే అన్న బసవేశ్వరుని నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.బసవేశ్వరుని ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమసమాజ స్థాపన కోసం బసవేశ్వరుని స్ఫూర్తితో యువత ముందుకు రావాలన్నారు.తమ కుటుంబంపై కూడా లింగాయత్ సమాజం ప్రభావం ఉందన్నారు.చిన్నప్పటి నుంచే తాము శాకాహారులమే అన్నారు. పురుషులు, స్త్రీలు సమానమే అని ఆ పరమ శివుడు, అర్ధనారీశ్వరుడు ఆనాడే చెప్పాడని గుర్తు చేశారు. ఆ విశ్వగురు శ్రీ బసవేశ్వరుడి స్ఫూర్తితోనే ఈ దేశంలో మోదీ పాలన సాగుతోందన్నారు. అందులో భాగంగానే ఈ దేశంలో ప్రప్రథమంగా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు. పరమాత్ముని దీవెనలు, ఆధ్యాత్మకి గురువుల ఆశీస్సులు పాలమూరు ప్రజలపై ఉండాలన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకున్యాయం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగులను అందజేసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా విడతల వారీగా అమలు చేస్తూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, ఇండ్లు లేని నిరుపేదలకు విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమన్నారు, ప్రతి పక్షాలు చెప్పే మాటలు ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే న్యాయం జరుగుతుందన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని భరోసా కల్పించారు, నాయకులు సాయి రెడ్డి, జయసింహారెడ్డి, రాములు, కిష్టయ్య, అశోక్, జావిద్, బాల్ జంగయ్య, తదితరులు ఉన్నారు.

# న్యాయ వాదుదులపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** న్యాయ వాదుదులకు రక్షణ కల్పించాలంటే అది న్యాయవాదుల రక్షణ చట్టంతోనే సాధ్యమని మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటయ్య ప్రధాన కార్యదర్శి సీతారాములు అన్నారు. సోమవారం విధుల బహిష్కరణలో భాగంగా జిల్లా కోర్టు ఎదురుగా న్యాయవాదులు అతా కలిసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి లో మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ ఉండాలంటే అది న్యాయవాదుల రక్షణ చట్టంతోనే సాధ్యమవుతుందని ఆ చట్టాన్ని వెంటనే ప్రభుత్వాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు ఇప్పటికే న్యాయవాదులపై హత్యలు దాడులు తీవ్రంగా కొనసాగుతున్నాయని ఎటువంటి సంఘటన పునరుతం కావడం నేల మీద వ్యవస్థకు కళంకితంగా భావిస్తున్నామని అన్నారు న్యాయవాదులంతా ఏకతాటిపై ముక్తకంఠంతో ఎప్పుడు నిలబడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కోశాధికారి వెంకట్రావు కార్యవర్గ సభ్యులు రాఘవేందర్ కృష్ణ ఇలియాస్ వినోద్ లతోపాటు మాజీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి ఇతర సీనియర్ న్యాయవాదులు మీడియా కృష్ణ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు

### - ఆర్డీఓ ఆదేశాలతో ఆగిన ఇసుక రవాణా



**అడ్డాకుల. మేజర్‌న్యూస్:** పెద్ద వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను ఆపాలని పెద్ద మునగాల చేడు, కన్మనూరు, ఇప్రంపల్లి, రేకులంపల్లి గ్రామాలకు చెందిన రైతులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ విజయేంద్ర బోయి వెంటనే ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆర్డివోను ఆదేశించారు. కన్మనూరు వాగులో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను వెంటనే ఆపాలని అడ్డాకుల తహసీల్దార్ శేఖర్ ను ఆర్డిఓ ఆదేశించారు. దీంతో ఇసుక రవాణా నిలిచిపోయింది. గత నెలన్నర నుండి జాతీయ రహదారి పై నూతనంగా నిర్మిస్తున్న వంతెనల కోసం అడ్డాకుల మండలంలోని కన్మనూరు వాగు నుండి ఇసుక రవాణాకు అనుమతులు లభించాయి. ప్రభుత్వం నుండి లభించిన అనుమతుల కంటే ఎక్కువ రెట్లు ఇసుకను అక్రమంగా బెంజ్ టిప్పర్ల తో తరలించారు. ఇసుక రవాణా వాగులో ఒక మీటరు లోతు వరకు మాత్రమే అనుమతులు ఉండగా ఆరు నుంచి ఏడు మీటర్ల వరకు వాగులో మొరం తేలే వరకు ఇసుకను తవ్వి అక్రమంగా తరలించారని వినతి పత్రం లో పోర్కొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :

గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757

6305740350